జీవుల ఆవిర్భావం 2

ముఖ్యాంశాలు

- భూమిపై జీవి ఉత్పత్తిని వివరించేది **రసాయన సృష్టివాదం లేదా బిందుఘటన సిద్ధాంతం**
- రసాయన సృష్టివాదాన్ని ప్రతిపాదించిన శాస్త్రవేత్తలు **ఎ.ఐ.ఒపారిన్, హాల్డేన్**
- భూమిపై ఖండాల ఆవిర్భావాన్ని వివరించే ఖండచలన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది **వెజినర్**
- జాతుల ఉత్పత్తి గ్రంథాన్ని రాసిన శాస్త్రవేత్త **చార్లెస్ డార్విన్**
- చార్లెస్ డార్విన్ ''జీవపరిణామ పరిశీలనలకు'' ప్రధానమైన ''గాలపాగోస్ దీవులు'' ఉన్న సముద్రం **పసిఫిక్**
- 'కోరల్ సముద్రం' (Coral sea) **ఆస్ట్రేలియా ఖండానికి** దగ్గరలో ఉంది.
- భూమిపై ఉద్భవించిన మొదటి జీవి **సయనో బ్యాక్టీరియా**
- భూమిపై జీవి ఉద్భవానికి దోహదపడిన ప్రధానమైన వాయువు **నైట్రోజన్ (నత్రజని)**
- భూమి ఉద్భవించిన సమయంలో భూమి చుట్టూ ఉన్న వాతావరణంలో స్వేచ్ఛా రూపంలో లేని వాయువు **ఆక్సిజన్**
- భూమిపై స్వేచ్ఛా ఆక్సిజన్ ఉత్పత్తి కావడానికి తోడ్పడిన జీవరసాయన ప్రక్రియ **కిరణజన్య సంయోగక్రియ**
- క్లోరోఫిల్‌లో ఉండే ప్రధాన మూలకం **మెగ్నీషియం**
- పత్రహరితం లేని మొక్కలు **శిలీంధ్రాలు**
- 'అమీబియాసిస్' వ్యాధి కలిగించే సూక్ష్మజీవి **ప్రోటోజోవా**
- మలేరియా వ్యాధిలో దెబ్బతినే శరీర భాగాలు **కాలేయం, ఎర్రరక్తకణాలు**
- ఇటీవల ప్రాణాంతకంగా పరిణమిస్తున్న 'సెరెబ్రల్ మలేరియా'కు కారణమయ్యే ప్రోటోజోవా జీవి **ప్లాస్మోడియం ఫాల్సీఫెరం**
- మలేరియా వ్యాధి చికిత్సకు ఇటీవల కనుగొన్న మందు **ఆర్టిమిసినిన్**
- 'డయేరియా' వ్యాధికి ప్రభావితమయ్యే అవయవం **చిన్న పేగు**
- **కలుషిత నీటి ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులు** డయేరియా, అమీబియాసిస్, కలరా, టైఫాయిడ్, టినియాసిస్, హెపటైటిస్
- ప్రపంచంలోని అతి పెద్ద ప్రవాళం.. 'ద గ్రేట్ బారియర్ రీఫ్ ఆఫ్ ఆస్ట్రేలియా' **పసిఫిక్ మహాసముద్రం లో ఉంది.**
- పగడాలను ఉత్పత్తి చేసే జీవులు **సిలెంటరేటా**
- ప్రపంచంలో విలువైన పగడం **'రూబీ'**
- 'జెల్లీ చేపలు' (చేపలు కావు) **సీలెంటరేటా** వర్గానికి చెందుతాయి.

- బోదకాలు (ఫైలేరియాసిస్) వ్యాధికి కారణమ య్యే జీవులు**'గుండ్రటి పురుగులు'**
- బోదకాలు వ్యాధి ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందకుండా ఉపయోగించే మందు **'డై ఇథైల్ కార్బజమైన్ సిట్రేట్'**
- పట్టు పరిశ్రమను తీవ్రంగా దెబ్బతీసే వ్యాధి **పెబ్రాయిన్**
- తేనెలో ఉండే అతి తీయని చక్కెర **ఫ్రక్టోజ్**
- సాండ్ ఫ్లై కీటకం ద్వారా వ్యాప్తి చెందే వ్యాధి **'కాలా అజార్'**
- దేశంలో లక్కను ఎక్కువగా ఉత్పత్తి చేసే రాష్ట్రం **'జార్ఖండ్'**
- రాట్ ఫీ కీటకం ద్వారా వ్యాప్తి చెందే వ్యాధి **'ప్లేగు'**
- ముత్యాలలో ఉండే పదార్థం **కాల్షియం కార్బొనేట్**
- మగ గాడిద, ఆడ గుర్రం సంకరణం వల్ల ఏర్పడిన సంతానం **మ్యూల్**
- మగ గుర్రం, ఆడ గాడిద సంకరణం వల్ల ఏర్పడిన సంతానం **హెన్నీ**
- ముందుకూ, వెనక్కి ఒకే వేగంతో ఎగరగలిగే పక్షి **హమ్మింగ్ బర్డ్**
- గాంభియా జ్వరం కలిగించే సూక్ష్మ జీవి **ప్రోటోజోవా**
- ముత్యాలను ఉత్పత్తి చేసే జీవులు **మొలస్కా**
- చేపల కాలేయ నూనెలో లభ్యమయ్యే విటమిన్‌లు – **ఎ, డి**
- భారతదేశంలో పూర్తిగా నిర్మూలించిన రెండో వ్యాధి **గినీ వార్మ్**
- బి – 9 విటమిన్ అంటే **ఫోలిక్ ఆమ్లం**
- భారతదేశంలో పూర్తిగా నిర్మూలించిన మూడో వ్యాధి **కుష్టు**
- కోళ్లకు దాణాగా ఉపయోగించే చేపల పొడి ద్వారా లభ్యమయ్యే పోషకాలు **ప్రొటీన్లు, కాల్షియం, పాస్ఫరస్**
- దోమలను నియంత్రించడానికి చెరువులు, కుంటల్లో పెంచే చేపలు– **గాంబూసియా, ట్రౌట్**
- పాము విషం రసాయనికంగా ఒక **ప్రొటీన్**
- చేపల గురించి అధ్యయనం చేసే శాస్త్రం **ఇక్తియాలజీ**
- కన్నీటి గ్రంథులు ఆరోగ్యంగా ఉండటానికి తోడ్పడేది **విటమిన్ – ఎ**
- నేలపై తిరిగే పాములో అత్యంత విషయుతమైంది **కట్లపాము**
- చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి తోడ్పడే విటమిన్ – **ఎ**
- యాంటీ న్యూరైటిక్ విటమిన్ అంటే **విటమిన్ – బి 1 (థయమిన్)**
- టెలిస్కోపిక్ దృష్టి కలిగే ఉండే జీవులు **పక్షులు**
- రక్తం గడ్డకట్టడానికి తోడ్పడే మూలకం **కాల్షియం**
- కొలెస్టరాల్ నుంచి ఉత్పత్తయ్యే విటమిన్ – **డి**
- భరత్‌పూర్ పక్షి సంరక్షణ కేంద్రం ఉన్న రాష్ట్రం **రాజస్థాన్**

- అసోంలో మాత్రమే ఉత్పత్తయ్యే సిల్కు **మూగా**
- కృత్రిమ సిల్కుగా పిలిచే దారం **రేయాన్**
- ఎముకల్లో గాలి గదులు ఉండే జీవులు **పక్షులు**
- శరీరంలో 'కొలెస్టరాల్ శాతం' తగ్గించే ఫాటీ ఆమ్లం **ఒమేగా 3 ఫాటీ ఆమ్లం**
- కాసు బ్రహ్మానంద రెడ్డి నేషనల్ పార్క్ **హైదరాబాద్‌లో** ఉంది.
- యాంటీ ఆక్సిండెంట్‌గా పనిచేసే విటమిన్‌లు **-ఎ, సి, ఇ**
- కనురెప్పలు లేని జీవులు **పాములు**
- తాగే నీటిలో ఫ్లోరిన్ ఎక్కువైతే వచ్చే వ్యాధి **ఫ్లోరోసిస్**
- రాగుల్లో లభ్యమయ్యే మూలకం **కాల్షియం**
- మానసికాభివృద్ధికి తోడ్పడే మూలకం **అయోడిన్**
- ప్రపంచంలోకెల్లా అతిపెద్ద సర్పం **పైతాన్ (కొండచిలువ)**
- మానవుడు రోజూ తీసుకునే ఆహారంలో స్థూల పోషకాలు **ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, కొవ్వులు**
- వైరస్ రసాయనికంగా ఒక **న్యూక్లియో ప్రొటీన్**
- వ్యాధి నిరోధకతను కలిగించే యాంటీబాడీ లేదా ప్రతి రక్షకాలు రసాయనికంగా **ప్రొటీన్లు**
- రక్తంలో సాధారణ స్థాయి కంటే ఎక్కువైన గ్లూకోజ్ స్థాయిని తగ్గించే హార్మోన్ **ఇన్సులిన్**
- పోషక విలువలు లేని పిండి పదార్థం **సెల్యులోస్**
- జంతువుల్లో నిల్వ ఉండే పిండి పదార్థం **గ్లైకోజన్**
- సముద్ర కలుపు మొక్కల నుంచి సేకరించే మూలకం **అయోడిన్**
- అయోడైజ్డ్ సాల్ట్‌లో కలిపే అయోడిన్ రూపం **పొటాషియం అయోడైడ్**
- భారతదేశంలో కోరల్స్ (ప్రవాళాలు) ఉన్న ప్రాంతాలు **లక్షదీవులు, అండమాన్, నికోబార్ దీవులు, గల్ఫ్ ఆఫ్ మన్నార్, గల్ఫ్ ఆఫ్ కచ్**
- ప్రొటీన్‌లో ప్రధాన మూలకం **నైట్రోజన్**
- న్యూక్లిక్ ఆమ్లాలైన డీఎన్ఏ, ఆర్ఎన్ఏల్లో ప్రధాన మూలకం **నైట్రోజన్**
- ప్రొటీన్ల లోపం వల్ల చిన్న పిల్లల్లో కలిగే వ్యాధి **క్వాషియార్కర్**
- గ్రేప్ షుగర్ అంటే **గ్లూకోస్**
- పాలల్లో ఉండే చక్కెర **లాక్టోస్**
- పాలను పెరుగుగా మార్చే బ్యాక్టీరియా **లాక్టో బాసిల్లస్**
- జంతువుల శరీరంలో శక్తి నిల్వలుగా పరిగణిం చేవి **కొవ్వులు**
- కొవ్వులను నిల్వ చేసే కణజాలం అడిపోస్ **కణజాలం**
- లాలాజలంలో బ్యాక్టీరియాను చంపే ఎంజైమ్ **లైసోజైమ్**
- శరీరంలోని అతిపెద్ద గ్రంథి **కాలేయం**

- పునరుత్పత్తి శక్తి ఎక్కువగా ఉన్న అవయవం **కాలేయం**
- సంయుక్త గ్రంథి అంటే **క్లోమం**
- క్లోమం నుంచి విడుదలయ్యే హార్మోన్లు **ఇన్సులిన్, గ్లూకగాన్**
- మానవుడి జీవితంలో ఒకసారి మాత్రమే ఏర్పడే దంతాలు **చర్వణకాలు**
- మానవుడిలో అవశేష అవయవాలుగా పరిగణించే దంతాలు **రదనికలు, జ్ఞాన దంతాలు**
- మానవ శరీరంలో ఆక్సిజన్ ఎక్కువగా వినియోగించుకునే అవయవం **మెదడు**
- శరీరంలో అతి పొడవైన కణం **నాడీ కణం**
- ఎర్రరక్త కణాల ఉత్పత్తి కేంద్రం **ఎముక మజ్జ**
- **దేశంలో యాంటీ వీనం కేంద్రాలు..** సెంట్రల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ – కసూలి(హిమాచల్ ప్రదేశ్), హాఫ్‌కిన్స్ బయోఫార్మాస్యూటికల్స్ – ముంబై, సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా – పుణే
- ఎర్రరక్త కణాల ఉత్పత్తికి దోహదపడే పోషకాలు **ఫోలిక్ ఆమ్లం, ఐరన్, కోబాల్ట్, సయనో కోబాలమీన్ ($బి_{12}$)**
- క్షయ వ్యాధికి ప్రభావితమయ్యే భాగాలు **ఊపిరితిత్తులు, పేగు, మూత్రపిండాలు, ఎముకలు, శోషరస గ్రంథులు**
- శిశువు పుట్టిన తర్వాత ఇచ్చే మొదటి వ్యాక్సిన్ **బీసీజీ (బాసిల్లస్ కాల్మటి గురిన్)**
- బ్రాంకైటిస్ వ్యాధికి కారణం **కాలుష్యం, దుమ్ము, పొగ, మసి..**
- రక్తం గడ్డకట్టడానికి తోడ్పడే రక్త కణాలు **థ్రాంబోసైట్‌లు**
- గుండెకు రక్తాన్ని సరఫరా చేసేవి **కరోనరీ ధమనులు**
- **డీపీటీ వ్యాక్సిన్ వల్ల నిరోధించే వ్యాధులు** డిఫ్తీరియా (గొంతు వాపు), పెర్టూసిస్(కోరింత దగ్గు), టెటానస్ (ధనుర్వాతం)
- ఎం.ఎం.ఆర్. వ్యాక్సిన్‌తో నిరోధించే వ్యాధులు **మీసిల్స్, మంప్స్, రూబెల్లా**
- డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు కనుగొన్న మందులు **టెట్రాసైక్లిన్, ఫోలిక్ ఆమ్లం ($బి_9$), డై ఇథైల్ కార్బజమైన్ సిట్రేట్**
- స్త్రీలలో సర్వైకల్ క్యాన్సర్ నిరోధానికి వాడే వ్యాక్సిన్ **హెచ్‌పీవీ వ్యాక్సిన్**
- సీఎస్ఐఆర్ ప్రధాన కార్యాలయం **న్యూఢిల్లీలో** ఉంది
- భారతదేశంలో మడ అడవులు ఎక్కువగా ఉన్న ప్రాంతం **సుందర్బన్**
- శరీర ఉష్ణోగ్రతను తగ్గించే మందులు **యాంటీ పైరెటిక్ మందులు**
- శారీరక నొప్పులను తగ్గించేవి **అనాల్జిసిక్ మందులు**
- చర్మశుద్ధి కర్మాగారాల్లో ఉపయోగించే మొక్కల ఉత్పన్నం **టానిన్‌లు**
- జీవులు అతిధ్వనులను ఉపయోగించి అడ్డు తలాల దూరాన్ని కనుగొనే పద్ధతి **ఎకోలొకేషన్**